క్లుప్తంగా

నేడు గ్రామాల్లో గడప గడపకు

అడ్డతీగల: మండలంలోని పులిగోగులపాడు పంచాయతీలోని నాలుగు గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎల్లవరంలోని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. పులిగోగులపాడు పంచాయతీలోని కొత్తూరుపాడు, కొత్తూరుపాడు, మాలయ్యపాకలు, పులిగోగులపాడు గ్రామాల్లో జరగనున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారన్నారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొవాలని కోరారు.

పాఠశాలలో విగ్రహాల ఆవిష్కరణ



బోర్నగూడెం స్పోర్ట్స్ స్కూల్‌లో విగ్రహాల ఆవిష్కరణలో విద్యార్థులు

రాజవొమ్మంగి: మండలంలోని బోర్నగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల (స్పోర్ట్స్ స్కూల్) లో 1999-2000 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో జాతీయ నాయకులు జాతిపిత మహాత్మ గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజు, సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి దేవి విగ్రహాలున్నాయి. పూర్వ విద్యార్థులు హెచ్‌ఎం ఎర్రాశాస్త్రితో కలిసి వీటిని ఆవిష్కరించి వేడుక జరుపుకొన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సేవగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేసినట్టు పూర్వ విద్యార్థులు పైడిమల్లు, పెద్దిరాజు, రమణ, సతీష్, రాంబాబు తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

మోతుగూడెం: మల్లవరం గ్రామంలో గౌరీ సమేత మల్లవరేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివ పార్వతులకు పొల్లూరు దుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ , పంచామృతాలతో అభిషేకం, పూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పొల్లూరు. మోతుగూడెం పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. డైరెక్టర్ వెంకీ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.దుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సతీష్ రాఘవన్ మడ్డు శివరామకృష్ణ, పేపకాయల శ్రీను, సీహెచ్ రమేష్, రమణ నాని, గోవిందా రాజు తదితరులు పాల్గున్నారు.

పథకాలపై అవగాహన



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షురాలు రాధిక

అరకులోయ రూరల్: మండలంలోని కొత్తభల్లుగుడ, పెదలబుడులో మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షురాలు కొర్రా రాధిక శుక్రవారం పర్యటించారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. విశాఖ భీమిలిలో శనివారం జరగనున్న సీఎం జగనన్న సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వైస్ సర్పంచ్ ఏలేష్, నాయకులు చిన్నారావు, ప్రసాద్, పరుశురాం, గురునాయుడు, విజయ్ పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థమహోత్సవం

కశింకోట: మండలంలోని ఎ.ఎస్.పేట శివారు గొబ్బూరుపాలెంలో అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ ఈ సందర్భంగా అభయాంజనేయస్వామి, దుర్గాదేవి ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- ఉత్తమ అధికారులకు పురస్కారాలు ప్రదానం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు



రాజవొమ్మంగిలో జూనియర్ కళాశాల విద్యార్థినుల విన్యాసం

అరకులోయ రూరల్: వాడవాడలా గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలందించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహనీయుల వేషధారణలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వాడవాడలు మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, తహసీల్దార్ వేణుగోపాల్, సీఐ రుద్రశేఖర్, ఎస్ఐ సంతోష్, ఎంపీడీవో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం, వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్, పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. జాతీయ జెండా ఆవిష్కరణపై అధికారుల నిర్లక్ష్యం వహించడం తగదని పలువురు చెబుతున్నారు.

అనంతగిరి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో శ్రీహర్షిత్, తహసీల్దార్ రాంబాయి, ఎంపీపీ శెట్టి నీలవేణి, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యుడు మదీనా, సర్పంచ్ రూతు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీవో ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నేతలు గణపతి, సింహాచలం పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలో జరిగిన గణతంత్ర వేడుకలో తహసీల్దార్ చిరంజీవి పడాల్, ఎంపీపీ వరహాలమ్మ, ఎంఈవోలు కృష్ణమూర్తి, పుష్పవతి ఎంపీడీవో హిగ్గిన్స్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ నర్సమ్మ, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎస్ఈ ఎ.వి.సుబ్రహ్మణ్వేశ్వరరావు, ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, ఎంఈవో కృష్ణమూర్తి, ఐసీడీఎస్ సీడీపీవో వరహాలమ్మ, సర్పంచ్‌లు రమేష్, నరసింగరావు, బాబూరావు, ఎంపీటీసీ సభ్యులు గణపతి, సుబ్బలక్ష్మి, నేతలు,తదితరులు పాల్గున్నారు. చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

హుకుంపేట: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, ఎంఈవో ఈశ్వరరావు, ఏపీవో లింగమూర్తి, పీఆర్ జేఈ సంజీవ్, ఈవోఆర్డీ అశోక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, ఎంపిటీసీలు నాగరాజు, రమ, భీమలింగేశ్వరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ అప్పలస్వామి, సీఐ రమేష్, ఎస్ఐ శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్ క్యాంప్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సన్నిరాజు, ప్రిన్సిపాళ్లు పారయ్య, వేణుగోపాల్, కె.కె.దొర, హెచ్‌ఎంలు బాలరాజు, ప్రదీప్, మత్స్యరాజు, ప్రత్యేకాధికారి సువర్ణ, సర్పంచ్‌లు రాంబాబు, రామకృష్ణ, లక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు విజయకుమారి, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన వేడుకలో సీఐ అశోక్‌కుమార్, ఈవోపీఆర్డీ పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ కుమారస్వామి, ప్రిన్సిపాళ్లు రమణారావు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో జెండా ఆవిష్కరణలో సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్



జీకే వీధిలో జెండాకు వందనం చేస్తున్న సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ అప్పలసూరి



కొయ్యూరులో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో సీతయ్య తదితరులు



చింతపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూషదేవి,జెడ్పీటీసీ పోతురాజు



అడ్డతీగలలో జెండా ఆవిష్కరణలో న్యాయమూర్తి ప్రవీర్ బాంజ్ డియో, కోర్టు సిబ్బంది



గంగవరంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు

కొయ్యూరు: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో లాలం సీతయ్య, వైస్ ఎంపీపీ నూకాలు, ఎంఈవో రాంబాబు, ఎస్ఐలు లోకేష్‌కుమార్, రామకృష్ణ, హెచ్‌ఎంలు భక్తవత్సలమూర్తి, గోపాలరావు, బాలమురళీకృష్ణ, మృదుబాషిణి, గీతాంజలి, దేవేశ్వరరావు, మహేంద్ర, ప్రభుదాసు, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ మోహన్ పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, డీఎఫ్‌వో సూర్యనారాయణ, ఎంపీడీవో ఆశాజ్యోతి, ఎంఈవో వనపల ప్రసాద్, నాయుడు, సీఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్ , జీసీసీ డివిజనల్ మెనేజర్ దేవరాజు, సర్పంచ్‌లు పుష్పలత, రమేష్ నాయుడు, ట్రైకర్ డైరెక్టర్ లోవరాజు, ఏవో రవింద్ర, మండల పార్టీ అధ్యక్షుడు రవి, ఎంపీటీసీ సభ్యురాలు ధారలక్ష్మి, నేతలు నాజర్‌వలీ, మీరా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో హరికృష్ణ, ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి, వెంకటేశ్వర్లుదొర పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన వేడుకలో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి ప్రవీర్ బాంజ్ డియో, ఎంపీపీ రాఘవ, ఎంపీడీఓ బాపన్నదొర, తహసీల్దార్ తాతారావు, సీఐ వై.రాంబాబు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఈఓపీఆర్డీ నరసింగరావు, ఏఎస్ఐ బి.ఆర్.కె.రెడ్డి, సర్పంచ్ అక్కమ్మ, హెచ్‌ఎంలు ఝాన్సీహేన్సన్, సత్యనారాయణ, చిన్నాలమ్మ, జెడ్పీటీసీ బేబీరత్నం, ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ గంగాదేవి, నేతలు బాబి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ అనసూయ, ఎంపీపీ రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గంగాధర్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు అనంతలక్ష్మి, సర్పంచ్ హేమంత్, వైఎస్ ఎంపీపీ-2 బండారు సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎస్ఐ సంతోష్‌కుమార్, సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎమ్‌ఎల్ నాయుడు, ఎంపీడీవో ఎల్.యాదగిరేశ్వరరావు, డీటీ కె.సుధాకర్‌రావు, ఎంఈవో కె.తాతబ్బాయిదొర, ఏపీఎం సుధాకర్, ఏపీవో రాజు, ఏవో ఉషారాణి, కార్యదర్శి మధుసూధనరాజు, ఎస్‌బీఐ బీఎం నాగరాజు, ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎంపీటీస సభ్యురాలు సుబ్బలక్ష్మి, సర్పంచ్ బాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో విజయరామారావు, ఎంపీపీ వెంకటలక్ష్మి, సీఐ స్వామినాయుడు, డాక్టర్లు నాగార్జున, సుష్మా, హెచ్‌ఎం గోపాలకృష్ణ, ప్రిన్స్‌పాల్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన వేడుకలో సీఐ రామారావు, ప్రిన్సిపాల్ లక్ష్మీరాజం, డాక్టర్ పాల్‌రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ హతీరాం, ఎంపీపీ కామేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సత్యవేణి, బాబ్జి, మురళీ, కృష్ణ, ఎంపీడీవో రత్నకుమారి, హెచ్‌ఎం ముత్యాలరావు, శ్రీను పాల్గొన్నారు.

మోతుగూడెం: మండలంలో జరిగిన వేడుకలో సీఈ శ్రీధర్, సర్పంచ్ సీత, ఎస్ఐ గోపాలరావు, రేంజర్ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఎంపీడీవో ఆర్.ఫణీంద్రరెడ్డి, రేంజర్ శ్రీనివాస్, గాంధీబాబు పాల్గొన్నారు.



అనంతగిరిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీహర్షిత్, ఎంపీపీ శెట్టినీలవేణి, సర్పంచ్ రూతు



డుంబ్రిగుడలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ



ముంచంగిపుట్టులో మాట్లాడుతున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్



హుకుంపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం అధికారులు



ఇందుకూరుపేటలోని వేడుకలో పాల్గొన్న ఎంపీపీ మురళీ, జెడ్పీటీసీ సత్యవేణి తదితరులు



రాజవొమ్మంగిలో పతాక ఆవిష్కరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



వై.రామవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎటపాక పోలీస్‌స్టేషన్ ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ రామారావు



కూనవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అనసూయ



మోతుగూడెంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రేంజర్ నానాజీ



వీఆర్ పురంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీధర్

ఉత్తమ ఉద్యోగుల ప్రతిభకు గుర్తింపు



ఐటీడీఏ పీవో చైతన్య చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఎటపాక ఏపీఎం స్వామి



ఏఎస్పీ జగదీష్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న పీసీలు రత్నకుమారి, శ్రీనివాస్



ప్రశంసాపత్రాలు అందుకున్న ఉత్తమ ఉద్యోగులతో ఎంపీపీ ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు రోషిణి



పీడీ జోషీకి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎంపీపీ సీతమ్మ

కూనవరం/ఎటపాక: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతూరు ఐటీడీఏలో శుక్రవారం ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల అందజేత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కావూరి చైతన్య చేతుల మీదుగా పలువురు ఉద్యోగులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఇందులో కూనవరం తహసీల్దార్ కె.అనసూయ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఈవోపీఆర్డీ రామాంజనేయ ప్రసాద్, పోచవరం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఎటపాక ఏపీఎం స్వామి, ఎంఈవో-2 రాజులు, తోటపల్లి అంగన్‌వాడీ కార్యకర్త సుశీల తదితరులున్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారికి పలువురు అభినందనలు తెలిపారు.

గంగవరం : స్థానిక పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లకు ఉత్తమ సేవా పురస్కారాలు దక్కాయి. శుక్రవారం రంపచోడవరం ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పీసీ కనిగిరి శ్రీనివాసు, మహిళా పీసీ రత్నకుమారిలకు రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ హడహళ్లి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ముంచంగిపుట్టు: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకలో ఎంపీడీవో కిరణ్‌కుమార్ చేతులమీదుగా పీడీలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్తంభించిన సిగ్నల్స్.. తప్పని అవస్థలు

కొయ్యూరు: రెండు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో సేవలన్నీ బీఎస్ఎన్ఎల్ బ్రాండ్ బ్యాండ్‌పైనే ఆధారపడి ఉన్నాయి. రహదారి విస్తరణలో భాగంగా గోతులు తవ్వడంతో బీఎస్ఎన్ఎల్ కేబుళ్లు తెగిపడడంతో తరచూ సమస్య తలెత్తుతోంది. సెల్ సిగ్నల్స్‌తో పాటు ఇంటర్నెట్ నిలిచిపోతొందని పలువురు చెబుతున్నారు. రెండు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయని ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

క్రీడాకారులకు అభినందనలు



డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా వేటమామిడి జట్టు



పురుషుల విభాగంలో విన్నర్స్‌గా అడ్డతీగల టీమ్

అడ్డతీగల: అడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా నియోజకవర్గ స్థాయి షటిల్ పోటీల్లో అడ్డతీగల మండల పురుషులు, స్త్రీల జట్లు విజయం సాధించి, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఎంపీఈవో బాపన్నదొర తెలిపారు. డబుల్స్ విభాగంలో అడ్డతీగల సచివాలయం-1, వేటమామిడి జట్టు విజయం సాధించాయి. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఆయా క్రీడాకారులను పలువురు అభినందించారు.

అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అడ్డతీగల: మట్లపాడు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ సిడిపివో వై.సుధ తెలిపారు. విద్యార్హత పదో తరగతి ఉండాలని, జులై 1 2023 నాటికి 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు వారై ఎస్టీ కులానికి చెందిన వారు అర్హులన్నారు.విద్యార్హత సర్టిఫికెట్‌లు, ఆధార్‌కార్డు, కులధ్రువీకరణ, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలు, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించి దరఖాస్తులను ఫిబ్రవరి 10వ తేదీ లోగా అడ్డతీగల ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

29న అల్లూరి, గంటందొర విగ్రహాల ఆవిష్కరణ



అల్లూరి, గంటందొర విగ్రహాల వద్ద వీరభద్రరావు, శ్యామల వరలక్ష్మి, ప్రిన్సిపాల్ సూరిబాబు

కొయ్యూరు: మండలంలోని కాకరపాడులో ఈనెల 29న ఆవిష్కరించనున్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అతని అనుచరుడు గాం గంటందొరల విగ్రహాలను శుక్రవారం జాతీయ అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ కాకరపాడులో యూకో బ్యాంక్ ప్రాంగణంలో ఏర్పాటుచేయనున్న విగ్రహాలను పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ ఆవిష్కరించనున్నారని, కార్యక్రమానికి అందరూ తరలి రావాలని కోరారు. అల్లూరి యువజన సంఘానికి చెందిన శ్యామల వరలక్ష్మి, గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూరిబాబు, కోనా సత్తిబాబు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



రేఖపల్లి జట్టుకు ప్రథమ బహుమతిని అందజేస్తున్న నిర్వాహకులు

వీఆర్ పురం: మండలంలోని రేఖపల్లిలో జరిగిన క్రికెట్ టోర్నీ శుక్రవారం ముగిసింది. ఫైనల్‌లో పోటీలో రేఖపల్లి విన్నర్‌గా, పెద్దమట్టపల్లి రన్నరప్‌గా నిలిచాయి. విజేత టీమ్‌కు రూ.7500ను దివంగత వైఎస్సార్‌సీపీ నాయకుడు మామిడి వెంకటరమణ-ఊర్మిళదేవి కుటుంబసభ్యులు అందజేశారు. ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు పెదమట్టపల్లి టీమ్‌కు రేఖపల్లి యూత్ , బేతి వెంకటేశ్వర రావు గారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందచేశారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు బాలు, బాలాజీ, రాజు,ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు తీర్థ మహోత్సం

కశింకోట: మండలంలోని చింతలపాలెంలో సాయిబాబా తీర్థ మహోత్సవం శనివారం జరగనుంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటారు. విద్యుద్దీపాలంకరణతో పాటు ఏర్పాట్లు చేశారు. తెల్ల వారు జాము నుంచి పూజలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.